# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 25 ఆగస్టు, 2025 | పేజీలు :06


## వ్యక్తిగత పరిశుభ్రతతో డెంగీ నిర్మూలన



వివరాలు మెయిన్‌లో

# జనహితం.. ప్రజాహితం




**అట్టహాసంగా సాగిన జనహిత పాదయాత్ర**

**అడుగడుగునా ప్రజలు, కార్యకర్తల నీరాజనం**

**కాంగ్రెస్ అగ్రనేతలకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**ప్రజాపక్షం/గంగాధర:** కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జనహిత రెండో విడత పాదయాత్ర గంగాధర మండలంలో అట్టహాసంగా సాగింది. గంగాధర మండలంలోని ఉప్పరమల్యాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. ఉప్పరమల్యాల నుంచి ర్యాలీగా కురిక్యాల మీదుగా గంగాధర మండలం మధురానగర్ చౌరస్తా వరకు 5 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది. యాత్ర ప్రారంభంలో చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేతలు, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మధురానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్ షో లో ప్రజలనుద్దేశించి కాంగ్రెస్ అగ్రనేతలు, మంత్రులు మాట్లాడారు. గత 19 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్న అర్హులైన ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మహిళలలే సాధికారతే లక్ష్యంగా అడుగడుగునా మహిళలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు పోవాలని సూచించారు. ర్యాలీ ఆసాంతం అడుగడుగునా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు నీరాజనం పలికారు.ముఖ్య నేతలు ర్యాలీగా ప్రజలకు అభివాదం చేస్తుండగా ఉత్సాహంగా సాగింది. జనహిత పాదయాత్రకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, నల్గొండ ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, పిసిసి నేత వి.హన్మంతరావు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, మేనేని రోహిత్ రావు, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్‌బాబు, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిపిఐ అగ్రనేత సుధాకర్‌రెడ్డి మృతి

# వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు



**ప్రజాపక్షం/జగిత్యాల:** పేద ప్రజల కోసం నిరంతరం తపించి, కమ్యూనిస్టు పార్టీని కుటుంబంగా భావించి అసువులు బాసిన కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి తీరని లోటని జగిత్యాల జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు. ఆదివారం పెగడపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతి తెలియ జేస్తు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ కార్మిక కర్షక పీడిత జనావళి కోసం సుధాకర్‌రెడ్డి త్యాగాలువెలకట్టలేనివని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి శనిగారపు ప్రవీణ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాచర్ల సురేష్, జుట్టు శేఖర్, మ్యాక చంద్రయ్య, మల్లారపు అంజయ్య, కొత్తురి చంద్రశేఖర్, గుడికందుల అరుణ్‌కుమార్, మల్లారపు సురేస్, దుమాల రమేష్, మల్యాలః అంజయ్య, దీకొండ రవి, ఈరెల్లి రాయమల్లు, ఆవుల కనకయ్య, గుడికందుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లః సిపిఐ అగ్ర నాయకులు సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ప్రముఖ పార్లమెంటేరియన్ నలగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి మరణం యావత్ భారతదేశ ప్రధానికానికి భారత కమ్యూనిస్టు పార్టీకి వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు సిపిఐజిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం అన్నారు జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని ఆదివారం రోజున సి ప్రభాకర్ భవన్లో సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేతలు విలువలతో కూడిన రాజకీయాలు చేసి విద్యార్థి దశ నుంచే ఉద్యమాల వైపు నడిచి ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసి ఎన్నో విద్యార్థియువజన మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిన మార్గదర్శకాలు సుధాకర్‌రెడ్డి అని భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమనిర్మాణంలో కీలకపాత్ర పోషించాలన్నారు. గొప్ప మేధావిని కోల్పోవడం బాధాకరమని ఆయనలలేని చోటు తీర్చలేదని ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం సభలో వక్తలు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నేతలు సుతారి రాములు, ఎండి ముక్రం, మొహమ్మద్ మౌలానా, సిపిఎం నేతలు తిరుపతినాయక్, కొంచెం శంకర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి ప్రజాపంతా జిల్లా నేతలు చింత భూమేశ్వర్ ప్రొపెసర్ తుల రాజేంధర్, సిపిఐ పట్టణ నేతలు చెన్న శ్రీనివాస్, గణేస్, మహమ్మద్ ఆలీ, సాంబార్ మహేష్, తోకల రాజలింగం, మునుగొండ గంగాధర్, సింగం శ్రీహరి, భూమయ్య పాల్గొన్నారు

### సురవరం అంత్యక్రియల్లో పాల్గొన్న

# ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదివారం సీపీఐ అగ్రనాయకులు, నల్గొండ మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ లోని మగ్దూమ్ భవన్‌లో ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. సురవరం విద్యార్థి దశ నుండే పేదల కష్టాల పట్ల శ్రామిక వర్గాల పట్ల తన అంకిత భావాన్ని చూపుతూ ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలంగా పాల్గొన్నారని కొనియాడారు. ఆయన ఆలోచనలు, విలువలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.



# ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన లేక్ పోలీసులు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్ లోయర్ మానేరు డ్యాం వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని శనివారం అర్ధరాత్రి కరీంనగర్ లేక్ పోలీసులు సమయస్ఫూర్తితో కాపాడారు. సిద్దిపేట జిల్లా, కోహెడ మండలం ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన వేల్పుల సంపత్ (39) ప్రస్తుతం కట్టరాంపూర్‌లో నివాసం ఉంటున్నాడు. ఇతను సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కుటుంబ సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడానికి డ్యామ్ వద్దకు వచ్చాడు. ఈ విషయాన్ని గమనించిన లేక్ ఔట్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాస్ వెంటనే అప్రమత్తమై అతన్ని ఆత్మహత్య ప్రయత్నం నుంచి విరమింపజేసి, సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం సంపత్‌ను లేక్ పోలీస్ ఔట్ పోస్టుకు తీసుకువచ్చి అతనికి ధైర్యం చెప్పి కౌన్సిలింగ్ ఇచ్చారు. కాగా సంపత్ అదృశ్యంపై కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో డయల్ 100 ద్వారా ఇప్పటికే ఫిర్యాదు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. దీంతో సంపత్‌ను వన్‌టౌన్ బ్లూకోల్ట్స్ పోలీసులకు సురక్షితంగా అప్పగించగా అతన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమయానికి స్పందించి ప్రాణాలు కాపాడిన హోంగార్డు శ్రీనివాస్ ధైర్యసాహసాలను పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ అభినందించారు.



## ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలో ఆదివారం మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం దుబ్బ మల్లన్న దేవాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు కుటుంబ సమేతంగా హాజరై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడింది. సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన వారికి ఆర్యవైశ్యుల ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సేవా కార్యక్రమాలు చేయడంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆర్యవైశ్యులను నిలబెట్టుకుని గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆర్యవైశ్యులందరూ కలిసికట్టుగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభివృద్దిలో ముందుకు సాగాలన్నారు. రాజేంద్ర ప్రసాద్, పనర్సన్న, ప్రధాన కార్యదర్శి బాదం సురేష్‌బాబు, బచ్చు భాస్కర్, చంద రాజు, యాద సతీష్, అకినపల్లి మురళి, సుధాకర్, అభ్యుదయ సంఘ నాయకులు, వివిధ ఆర్యవైశ్య నాయకులు న్నారు.

## సీనియర్ అడ్వకేట్ సారంగం హఠాన్మరణం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** ప్రముఖ న్యాయవాది శేషాల సారంగం(66) ఆదివారం ఉదయం గుండెపోటుతో జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ గల తన నివాసంలో మృతి చెందాడు. సారంగం అనేక కోర్టులలో ప్రభావవంతమైన సేవలు అందించాడు. ఏడు సంవత్సరాలుగా మంచానికే పరిమితమైనప్పటికీ న్యాయవాద వృత్తిని నిరాటంకంగా కొనసాగించాడు. జమ్మికుంట ఆదర్శ కాలేజీ విధ్యార్థిగా ప్రస్థానం ప్రారంభించిన సారంగం విధ్యార్థి సంఘం ఎన్నికల్లో అధ్యక్షునిగా గెలుపొందారు. విధ్యార్థిగా ఉన్నప్పుడే తలుపులు పగలగొట్టి ఇంట్లోకి వచ్చిన పదిమంది దొంగలను చావబాదిన అంశం అప్పట్లో సంచలనం సృష్టించింది. సారంగం ధైర్య సాహసాలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు నేరుగా జైలర్‌గా ఉద్యోగాన్ని ఇచ్చింది. జైలర్‌గా కొన్ని సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించిన ఆయన ప్రతిష్టాత్మకమైన పబ్లిక్ సర్వీస్ పరీక్షలకు ప్రిపేర్ కావడం కోసం ఉద్యోగానికి రాజీనామా చేశాడు. ఇంగ్లీష్ బాషలో సారంగం అనర్గళంగా వాధించే విధానాన్ని చూసి అనేకమంది న్యాయమూర్తులు ప్రశంసించేవారు. చిన్న ప్రమాదంలో స్పైనల్‌కార్డ దెబ్బతిని ఏడు సంవత్సరాల నుంచి మంచానికే పరిమితమై ఉండి న్యాయవిద్యలో వచ్చే నవీన పోకడలను అధ్యయనం చేసేవారు. ఆయన సలహాలు, సూచనలు, డ్రాఫ్టింగ్ కోసం తెలంగాణ నలుమూలల నుంచి సీనియర్ న్యాయవాదులు వచ్చేవారు.

# వేర్వేరుగా బిఆర్ఎస్,బిజెపి నేతల ముందస్తు అరెస్టులు



**ప్రజాపక్షం/రామడుగు:** చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని గంగాధర మండలంలో తెలంగాణ కాంగ్రెస రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితర మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌బాబు తదితర మంత్రులు చేపట్టిన జనహిత ప్రజాయాత్రకు ఆటంకం ఏర్పడుతుందని మండల బిఆర్ఎస్ ,బిజెపి నేతలను స్థానిక పోలీసులు ఉదయం ఇంటింటికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఈ సంధర్బంగా ఇరుపార్టీల నాయకులు వేర్వేరుగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రెండేళ్లు కాలయాపన చేసిందని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష పార్టీ నాయకులపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే నాయకులను సమయం, సంధర్బం లేకుండా అరెస్టు చేసి మానసిక ఇబ్బందులకు గురిచేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో బిజెపి మండల అధ్యక్షుడు మేడి రవీందర్, మేకల ప్రభాకర్ యాదవ్, ఒంటెల కరుణాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గంట్ల వెంకట్ రెడ్డి, పంజాల జగన్మోహన్ గౌడ్, మామిడి తిరుపతి, జూపాక మునీందర్, కరుణాకర్, మొలుగూరి మల్లేశం తదితరులున్నారు.

# ఘనంగా పహేల ప్రకాష్ పురబ్ గురుగ్రంద్ మహోత్సవం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్ గోబింద్ నగర్‌లోని గురుద్వారలో పహేల ప్రకాష్ పురబ్ గురుగ్రంద్ మహోత్సవాన్ని భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. గురుద్వారా అసోసియేషన్ అధ్యక్షుడు సర్ధార్ హర్మీందర్ సింగ్, కార్యదర్శి రష్పాల్ సింగ్‌ల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం నాయకులు గురువచనాలను ఆలకించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సిక్కు మత పెద్దలు టిఎన్జీవోల నాయకులను మనఃపూర్వకంగా ఆశీర్వదించి ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి కాళీచరణ్ గౌడ్, జిల్లా కోశాదికారి కిరణ్ కుమార్‌రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, సర్ధార్ హర్మీందర్ సింగ్, రాగి శ్రీనివాస్, పట్టణ సంఘం అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు మంజీత్ సింగ్, జగన్ గౌడ్, ఎంఎన్ స్వామి తదితరులున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో బాసర సంపత్‌రావు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన వాసుదేవరెడ్డి మాట్లాడుతూ యూరియా అందుబాటులో లేక రైతులు ప్రతినిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరతకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే కారణమన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్రానికి ఇవ్వాల్సిన యూరియా కోటాను ఈ యేడాది కోత విధించడం మూలంగా యూరియా కొరత ఏర్పడి అన్నదాతలు ఆక్రందనలు పెడుతున్నారన్నారు. సొసైటీల ముందు క్యూలైన్లలో రాత్రి, పగలు తేడా లేకుండా నిలబడుతున్నా ఒక్క బస్తా దొరకని దుస్థితి నెలకొందన్నారు. చెప్పులను, రాళ్లను క్యూలైన్లలో ఉంచి సొసైటీ వద్ద జాగారం చేస్తున్న రైతన్న కన్నీటి కష్టాలు కేంద్ర ప్రభుత్వానికి కనబడడం లేదా? అని ప్రశ్నించారు. బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపిలు, కేంద్ర మంత్రులు రాష్ట్రానికి యూరియా కోటా తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి అన్నదాతలకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25 నుంచి 31 వరకు స్థానిక సమస్యలపై మండల కమిటీ ఆధ్వర్యంలో క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్, బాసిర సంపత్‌రావు, జక్కుల రమేష్ యాదవ్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, దండిగారి సతీష్‌కుమార్ తదితరులున్నారు.

## స్పోర్ట్సడే ఉత్సవాలలో భాగంగా నగరంలో 3కె రన్

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే ఉత్సవాలలో భాగంగా రెండో రోజు కరీంనగర్‌లో 3కె రన్ నిర్వహించారు. డా.బిఆర్ అంబేద్కర్ స్టేడియం నుంచి తెలంగాణ చౌక్ మీదుగా తిరిగి స్టేడియం వరకు 3కె రన్ నిర్వహించినట్లు డివైఎస్‌వో శ్రీనివాస్ తెలిపారు. ముఖ్య అతిధిగా డిపిఓ జగదీశ్వర్ హాజరై జెండా ఊపి 3కె రన్ ప్రారంభించారు. కార్యక్రమంలో డివైఎస్‌వో శ్రీనివాస్‌తో పాటు ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, యోగా అసోసియేషన్ సెక్రటరీ సిద్దారెడ్డి, పెటా అధ్యక్షుడు బాబు శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు, క్రీడాకారులు, క్రీడా అభిమానులు, కోచ్‌లు, సిబ్బంది, పాల్గొన్నారు.

## అన్నదానం

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** ప్రముఖ ఇంజనీర్ కోల అన్నారెడ్డి 60వ జన్మదినం సంధర్బంగా కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో స్థానిక మార్కెట్ రోడ్డులోని వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ముక్క శరత్‌కృష్ణ, మ్యాడం శివకాంత్, బట్టు వినోద్, గుడిసె రాజేంద్రప్రసాద్, బొడ్ల రవీందర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/వీణవంక:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ వీణవంక మండల 5వ మహాసభ స్థానిక ప్రభుత్వ స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ హాజరై మాట్లాడారు. పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ కార్మికుల ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు చేయాలన్నారు.ప్రమాద బీమా సదుపాయం 15 లక్షలు ఇన్సూరెన్స్ చేయించాలని, గ్రీన్ చానల్ ద్వారా ప్రభుత్వమే నేరుగా పంచాయతీ కార్మికుల ఖాతాలలో వేతనాలు చెల్లించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తు పోరాటాల కోసం మండల స్థాయిలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరో సమ్మె పోరాటానికి సన్నద్దం కావాలని తెలిపారు. కార్యక్రమంలో కొమురయ్య, కండె సదయ్య, వెంకటేష్, కిషన్ రావు, శంకర్, సదానందం, రాజయ్య, లక్ష్మి తదితరులున్నారు.

## బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విధ్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన విధ్యార్థుల జట్టు జిల్లాస్థాయి అండర్ 15 సుబ్రతో ఫుట్‌బాల్ కప్ టోర్నమెంట్‌లో మొదటి స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కోచ్‌లు సాయికిరన్, అనూష్‌లు తెలిపారు. పాఠశాల వ్యాయామ అధిపతి మురళీధర్ మాట్లాడుతూ ఈ నెల 25, 26న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాఠశాల జట్టు కరీంనగర్ జిల్లా తరపున పాల్గొంటుందని తెలిపారు. చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి జట్టుకు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్ విజయాలకు ఆశీర్వదించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిర్మలాపూర్11, కెవి విద్యుత్ ఫీడర్ పరిధి లో గల మల్యాల మండలం లోని మద్దుట్ల, రాంపూర్, జగిత్యాల మండలం అంతర్గం సబ్ స్టేషన్ల పరిధి లో సోమవారం చెట్ల కొమ్మలు తొలగించనున్నంధున విద్యుత్ సరఫరా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు రామన్నపేట ఏ ఈ శ్రీనివాస్ తెలిపారు. దీని వలన మద్దుట్ల, గొర్రె గుండెం, రామన్నపేట, రాంపూర్, వడ్డెర కాలనీ, ఓబుళాపూర్,అంతరగాం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంత రాయనికీ వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రజా సంఘాల నాయకుల అరెస్టు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఆదివారం రోజున ఆదివాసుల హక్కుల పోరాట సంఘీభావ వేదిక సభకు అనుమతి నిరాకరణ రాజ్యాంగ విరుద్ధమని పౌరహక్కుల సంఘం నేతలు ఆక్షేపించారు.ఆదివారం రోజు న ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా జరిగే బహిరంగ సభకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం తో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లి లోని అమరవీరుల స్తూపం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మ ణ్, ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూసభకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో సభ లేదని నిర్వాహకులు ప్రకటించాక కూడా నిన్న అర్ధరాత్రి నుండి నేటి ఉదయం వరకు అక్రమ అరెస్టు లు చేయడం రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయడమే నని,ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పాలనలో సభలు, సమావేశాలు పెట్టుకొనే స్వేచ్చ లేకుండా చేయడం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రధాన వక్తగా ఉన్నకూడ సభకు అనుమతి నిరాకరించడం సిగ్గు చేటని అన్నారు. అక్రమ అరెస్టు చేయబడ్డ ప్రజా సంఘాల నాయకులుమాదన కుమారస్వామి, జ్యోతి, శుభాన్, దేవి సత్యం, జైపాల్ సింగ్,.బాలసాని రాజయ్య, పులిపాక రవీందర్,ముదిమడుగుల మల్లయ్య, రత్నకుమార్, ఏఐఎఫ్టియు అక్రమ అరెస్టు లను ఖండిస్తూ ఆదివాసీలా హక్కుల సాధన కోసం, చట్టాల అమలు కోసం ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం నాయకులు నారా వినోద్, గుమ్మడి కొమురయ్య, రవీందర్, సదానందం, ఏ ఐ ఎఫ్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్, పాల్గొన్నారు.

## విప్లవ యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** విప్లవ ధృవతార కమ్యూనిస్టు దిగ్గజం సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉత్తమ పార్లమెంట్ సభ్యుడు సిపిఐ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ ముస్తాబాద్ మండల సమితి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి ఉత్తమ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం భారత ప్రజలు ఒక గొప్ప నాయకుడిని కోల్పోయారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండే సిపిఐకి ఆకర్షితులై ఎర్ర జెండా చేతపట్టి పేద ప్రజల సమస్యలపై సమరశీల పోరాటాలను కొనసాగించారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి మార్క్సిజం లేని నిజం భావాలకు ఆకర్షితులై పేద మధ్యతరగతి ప్రజల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించారు. దేశంలో అనేక వామపక్ష ప్రజా స్వామ్య ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. భారత జాతీయ రాజకీయాల్లో వామపక్ష గొంతుకై తనదైన ముద్ర వేసి నిబద్ధత కలిగిన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. పేద ప్రజల కార్మికుల కర్షకుల అభ్యున్నతి కోసం కృషి చేసిన విప్లవ ఎర్ర సూర్యుడు సురవరమని ఆయన పేర్కొన్నారు. అనునిత్యం కార్మికులు, రైతులు యువజనులు కూలీలు మహిళలు మధ్యతరగతి పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించారన్నారు. ఎర్ర జెండా పట్ల మీకున్న నిబద్ధత క్రమశిక్షణ ధైర్యశాలి మీ పోరాటాలు మార్గదర్శకంగా స్ఫూర్తిని ఇస్తాయని తన స్ఫూర్తిని ఇకముందు ప్రజలలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బీరుగురాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్, అన్నమనేని భూమన్న, సిపిఐ జిల్లా నాయకులు మీది నర్సయ్య, నేరేడు బాలయ్య, బొంపల్లి పర్శయ్య, కంచం రవి, నేరేడు నర్సింగ్ పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణం వద్దు...

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల పట్టణం లోని 7వ వార్డు భాగ్యనగర్ నివాసితులు భాగ్యనగర్ ప్రాంతలో సెల్ టవర్ నిర్మాణం చేస్తున్నారని వెంటనే దాన్ని ఆపాలని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ ప్రాంతంలో సెల్ టవర్ నిర్మాణం చేస్తే వృద్దులకు చిన్న పిల్లలకు ఆ ప్రాంత వాసులందరికి రేడియేషన్ సమస్య కలుగుతుందని సెల్ టవర్ నిర్మాణం ఆపేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరారు. సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కలెక్టర్ కి ప్రభుత్వానికి లేఖ రాశారు.

## సురవరంకు ఘన నివాళులు అర్పించిన ఎఐటియుసి నాయకులు



**ప్రజా పక్షం/పెద్దపల్లి :** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యం తో మరణించిన విషయం తెలిసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నాయకులు హైదరాబాద్ లోని మఖ్దూం భవన్ లో ఆయన పార్థీవ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో వామ పక్ష భావ జాలం పెంపొందించేందుకు కృషి చేసిన మహనీయులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని,ఆయన మరణం సిపిఐ కి, ప్రజలకు, కార్మిక వర్గానికి తీరని లోటని, దేశానికి ఎంతో సేవ చేశారని ఆయన పేర్కొన్నారు. ఇంకా నివాళులు అర్పించిన వారిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, సైదా,వేణు ,మాధవ్ లు ఉన్నారు.

## సింగరేణిలో కారుణ్య నియామకాలను రద్దు చేసే కుట్ర జరుగుతోంది

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి లో కారుణ్య నియామకాలను రద్దు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కలిసి కుట్రలు చేస్తున్నాయని, అట్టి కుట్రలను కార్మిక వర్గం తో కలిసి తిప్పి కొట్టేందుకు గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు పేర్కొన్నారు. ఆదివారం సెంటినరీ కాలనీ లోని కే.ఎల్.మహేంద్ర భవన్ లో ఆయన ఇటీవల జరిగిన మెడికల్ బోర్డు లో పిట్ ఫర్ సేం జాబ్ కు చెందిన బాధిత కార్మికుల కుటుంబాలతో కలిసి వారి సమస్యలను తెలుసుకొని అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి లో జూలై 30, 31 తేదీల్లో జరిగిన హయ్యర్ రెఫరల్ మెడికల్ బోర్డు లో అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికుల ను అన్ ఫిట్ చేయాల్సి ఉండగా, ఫిట్ ఫర్ సేం జాబ్ అని ఫిట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికులు మెడికల్ బోర్డు కు 54 మంది హాజరు కాగా అందులో కేవలం ఐదుగురుని మాత్రమే అన్ ఫిట్ చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. గత తొమ్మిది నెలల నుంచి వారు అనారోగ్యం తో విధులు నిర్వహించకుండా, వేతనాలు నష్ట పోయారని, పైగా వీరంతా రెండు సంవత్సరాల సర్వీస్ ఉన్న వారని, వీరిని అన్ ఫిట్ చేసి వారి పిల్లలకు కారుణ్యం కింద డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా, అది కాకుండా ఫిట్ ఫర్ సేం జాబ్ పేరుతో వారిని ఫిట్ చేసి వారికి అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. సింగరేణి లో కారుణ్య నియామకాలను రద్దు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. దీనిని ఏఐటియుసి తో పాటు మిగతా సంఘాలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జూపాక రాంచందర్ తో పాటు బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంథని గౌడ పెత్తందారుల చేతిలో బందీ అయిన గౌడ సంఘం



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని లో చెట్లు ఎక్కి కుల వృత్తిని నమ్ముకొని చాలి చాలని జీవనం సాగిస్తున్న గౌడన్నలు కులవృత్తిని సజీవంగా కాపాడుకుంటూ వృత్తినే దైవంగా భావించి కొనసాగిస్తున్న తరుణంలో కొంత మంది పెత్తం దార్ల చేతుల్లో సంఘం బంది ఐపోయి కన్నీరు కారుస్తున్న ఈ తరుణంలో గంగాపురి నిరుపేద గౌడ గీత కార్మికులు పెత్తం దార్ల చేతుల్లో బంధి అయినా సంఘాన్ని బయటికి తీసుకు వచ్చే తరుణంలో మాపై అనేక తప్పుడు సమాచారం ఇస్తు భయబ్రాంతులకు గురి చేస్తున్నారు.అధికారులు ఇప్పటికైన ఆలోచన చేయండి మా చాలి చాలని బతుకులను మీరు మా కష్ట జీవులపై కాకుండ మంథని చౌరస్తా లోచిరు వ్యాపారస్తులకు అధిక వడ్డీలకు ఫైనాన్స్ ఇస్తు వాల్ల రక్తాన్ని జలగల్లగా తాగుతున్న వారు మీకు మా పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నవారు కనబడుతలేర వాళ్లు ఎరోజైన చెట్లు ఎక్కి కుల వృత్తిని నమ్ముకొని కల్లు అమ్మినార వాళ్లు దోసుకున్న వాటిని కష్టాన్ని నమ్ముకొని వున్న కార్మికులకు అంద చేయకుండా మమ్మల్నే ఇబ్బందులకు గురి చేస్తారా ఇది మంథని ప్రజానీకానికి తెలియాల్సిన అవసరం వుంది మేము గతా సంవత్సరకాలంగా వారిపై మీకు దరఖాస్తు చేస్తే ఈ రోజు వరకు నమ్ముకుని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలను ఆనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తర మా చావులే మికు ముఖ్యం అనుకుంటే మంథని అంబేద్కర్ చౌరస్తాలో మా గంగాపురి నిరుపేద గౌడ కుటుంబాలు ప్రాణాలు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈరోజు కుల వృత్తి లో భాగంగా చెట్లు గీసే తరుణంలో మాపై మంథని గౌడ సంఘం పెత్తందార్లు వచ్చి మాపై దాడికి సుపారి గ్యాంగ్ ను తీసుకు వచ్చి మమ్మల్ని గొడ్డల్లతో నరికే ప్రయత్నంలో మేము అక్కడి నుండి వెల్లి పోవడం జరిగింది. మా ఈత చెట్లను ఈస్టాను సారంగా గొడ్డళ్ళతో నరికి విధ్వంసం చేసి వెల్లి పోయారు వారు మాపై దాడికి వచ్చినప్పుడు అబ్కారీ సిఐ కి ఫోన్ చేసిన కూడ అక్కడికి రాలేదు ఇప్పటికైన అధికారులు స్పందించి మాకు జరిగిన నష్టానికి నష్ట పరిహారం వారితో ఇప్పించాలని చట్టపరంగా దాడి చేసిన వారి అందరినీ శిక్షించాలని కోరుతున్నాము. వారిపై చర్యలు తీసుకొని ఎడల పై అపిసర్ కి తెలియజేయడం జరుగుతుంది.గంగాపురి గౌడ సంఘంనికి అబ్కారీ సిఐ వెంటనే స్పందించి తగు చర్యలు వారిపై తీసు లని గంగాపురి గౌడ సంఘం కోరుతున్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ గ్రామాన ఏ గ్రామంలో చూసినప్పటికీ పూర్తి స్థాయిలో వీధి దీపాలు లేక రాత్రిపూట దొంగల బెడద ఎక్కువ్వయ్యిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే కొన్ని గ్రామాల్లో తలుపులు వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి డబ్బు, నగదు దోచుకుపోయారని గ్రామస్తులు వాపోతున్నారు.అనేక ప్రాంతాలలో వీధి దీపాలు లేకపోవడం వలన దొంగతనాలు పెరుగుతున్నాయి.రాత్రివేళల్లో ప్రజలు భయంతో రాకపోకలు సాగిస్తున్నారు.వీధి దీపాల నిర్వహణ ఏర్పాటు కోసం నిధులు కేటాయించకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వినాయక చవితి, సద్దుల బతుకమ్మ పండుగ వాతావరణం ఉన్న నేపథ్యంలో గ్రామాలలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు అధికారులకు విన్నవించుకుంటున్నారు. ఇప్పటికే పలు మార్లు మండల అధికారులకు పంచాయతీ కార్యదర్శిలకు తెలియజేసినప్పటికి ఫలితం లేదని ఉన్నతాధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అమావాస్య అన్న ప్రసాదం కార్యక్రమంలో ఆదివారం రోజున పొలాల అమావాస్య లో భాగంగా 26వ మాసం ని పురస్కరించుకుని.గాయత్రి రైస్ & కిరణం కాసనగొట్టు శశిరేఖచంద్రయ్య, పూజ విజయ్ కుమార్ దంపతుల కోరిక మేరకు నిర్వహించడం జరిగిందని,గత 25 నెలల నుండి దాతల సహకారంతో విజయవంతంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకుడు కాసనగొట్టు వినయ్ తెలిపారు. ఈకార్యక్రమంలో గాయత్రి సేవ సమితి సభ్యులు రావికంటి రాజు,చిట్టిమల్ల రవి, పైడా నరేందర్, కటకం సత్యనారాయణ ,నాగమల్ల శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్,సంకీస ఆంజనేయులు,కముటల గురుచరణం లు పాల్గొన్నారు.

## నిర్బంధాలు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** అసమానతలు ఆకలి కేకలు అరణ్య రోదనలు ఉన్నంతకాలం నిర్బంధాలు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఉమ్మడి జిల్లా విప్లవ రచయితల సంఘం కన్వీనర్ బాలసాని రాజయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పులిపాక రవీందర్ అన్నారు. శనివారం అక్రమ అరెస్టులకు నిరసనగా వారుమాట్లాడుతూ ఆదివాసులను అంతమొందించడానికి భారత ప్రభుత్వం మధ్య భారతంలో జరుగుతున్న మారణహోమం ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని ఈ ఎనిమిది నెలల నుండి తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాలలోని ప్రజలు ప్రజాసంఘాల వారు నిరసన తెలుపుతూనే ఉంటే ప్రభుత్వం ఎన్కౌంటర్లు చేస్తూ అనేక మందిని చంపుతూ మరణ హోమాన్ని సృష్టిస్తున్న ప్రభుత్వాల పనితీరును భావే ప్రపంచానికి మరోమారు తెలపడానికి హనుమకొండ వరంగల్ జిల్లాలో ఆదివారం నిర్వహించ తలపెట్టిన సభకు అనుమతి ఇవ్వమంటూ అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష నాయకులు పాల్గొనే సభను కూడా ప్రభుత్వం నిషేధాగ్యాలు అంటూ తెలంగాణ వ్యాప్తంగా సంఘాల నాయకులను శనివారం సాయంత్రం రాత్రి నుండి అరెస్టులు చేస్తూ పోలీస్ స్టేషన్లో నిర్బంధించి సభ జరగకుండా నిలుపుదల చేసి అరెస్ట్ అయిన వారిని ఆదివారం మధ్యాహ్నం టైముల విడుదల చేసినారు. ఈ నిరంకుశ పాలనకు నిరసనగా ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని నిర్బంధాలు అరెస్టులతో ఉద్యమాలను సభలను ఆపలేరని మరొక వారంలో సభ నిర్వహించి తీరవలసి వస్తుందని దీనికి ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు.

# యూరియాపై కృత్రిమ కొరత సృష్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**ప్రజాపక్షం/ధర్మపురి:** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరైన పద్ధతిలో పంపిణీ చేయకపోవడంతో పాటు కృత్రిమ కొరత సృష్టించిందని బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ సుధాకర్ పేర్కొన్నారు. ఆది వారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా పంపిణీ చేసే పద్ధతితో లోపాలు ఉన్నాయని అధికార యంత్రాంగం సరఫరాలో సరైన పద్ధతులు పాటించడం లేదని ఆరో పించారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని కేంద్రం యూరియా పంపిణీ చేయడం లేదని రాష్ట్ర మంత్రులు చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. రాష్ట్రానికి 802లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా గత ఏడాది రెండులక్షల మెట్రిక్ యూరియా నిల్వ ఉందని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 5.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను విడుదల చేసిందని గత నిలువ పంపిణీ చేసిన యూరియా కలిపితే రైతు లకు సరిపడా యూరియా ఉంటుందని అన్నారు. కేంద్రం నుండి సరఫరా కావడం లేదని మంత్రులు చేసిన ఆరోపణలు ఆయన తీవ్రంగా ఖండించారు. రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని సదు ద్దేశ్యంతో 2020లో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ప్రధానమంత్రి మోదీ ప్రారంభించి జాతికి అంకితం చేశారని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ద్వారా 14ల క్షల మెట్రిక్ టన్నుల యూరియా తయారవుతుందని దానిలో అత్యధికంగా తెలంగాణ రాష్ట్రానికి పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. మంత్రులు ఆరోప ణలు మాని రైతులకు యూరియా సరఫరా చేయాలని అన్నారు. రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు సానుకూ లంగా ఉన్నారని రాష్ట్రానికి రావాల్సిన యూరియాను అందించడంలో కృషి చేశారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కృత్రిమ కొరత సృష్టించి కేంద్రం మీద ఆరో పణ చేయొద్దన్నారు. ఇప్పటికైనా కొరత లేకుండా

## నూతన అధ్యక్షుని ఎన్నిక

**ప్రజాపక్షం/సారంగాపూర్:** అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో సారంగాపూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో భాగంగా చేకుట శేఖర్ యాదవ్‌ను నూతన మండల అధ్యక్షునిగా నియమించారు. ఉపాధ్యక్షులుగా దానవేని స్వామి, ప్రధాన కార్య దర్శిగా మానుక తిరుపతి, యూత్ అధ్యక్షులుగా మధు యాదవ్, ఉపాధ్యాక్షులుగా కుడుకల శంకర్, పన్నాల రాజ్ కుమార్, అధికార ప్రతిని ధిగా కారు వెంకటేష్‌లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పాలమూరి మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, ఏరవేని లక్ష్మణ్ యాదవ్, జిల్లా అధి కార ప్రతినిధి బైర మల్లేశం యాదవ్, జగిత్యాల రూరల్ అధ్యక్షులు గడ్డి మల్లేశ్ యాదవ్, గ్రామం లోని యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చనిపోయిన మేక మాంసం విక్రయం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో ఆదివారం మాంసం వ్యాపారులు చని పోయిన మేక మాంసాన్ని విక్రయించిన సంఘ టన గ్రామంలో ఆందోళనకు దారి తీసింది. గ్రామ స్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని ముగ్గురు మటన్ వ్యాపారులు మాంసాన్ని విక్రయి స్తుండగా మాంసం నుండి దుర్వాసన రావడంతో గ్రామస్థులు వీడీసీ సభ్యులు మటన్ వ్యాపారులను నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. దీంతో ఆగ్రహించిన విడిసి సభ్యులు చనిపోయిన మేక మాంసాన్ని ట్రాక్టర్‌లో వేసి డంపింగ్ యార్డుకు తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు గ్రామంలోని మాంసం మార్కె ట్‌కు చేరుకుని ఎలాంటి అల్లర్లు జరగకుండా ఇరు వర్గాలకు సర్ది చెప్పారు. చనిపోయిన మేక మాంసాన్ని విడిసి సభ్యులు కలెక్ట్ చేసి ఫుడ్ ఇన్స్పె క్టర్‌కు పంపుతున్నట్లు తెలిసింది. అంతకుముందే మాంసాన్ని తీసుకుని వెళ్లి వండుకుని తిన్నవారు ఆందోళనకు గురవుతున్నట్లు తెలిసింది.

## సిఐకి ఘన సన్మానం

**ప్రజాపక్షం/కోరుట్లః** జగిత్యాల జిల్లా కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి సురేష్‌బాబును ఆదివారం ఘనంగా సన్మానించారు. రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సమావేశాన్ని ముగించుకొని కోరుట్లకు తిరిగి వస్తున్న సమయంలో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఓ కుటుంబానికి ప్రమాదం జరిగింది. వెంటనే తన వాహనాన్ని ఆపి ప్రమాదానికి గురి అయిన ఆ కుటుంబసభ్యులను తన వాహనంలో ఎక్కించుకొని కోరుట్ల ప్రభుత్వా సుపత్రికి తీసుకువచ్చి వైద్య పరీక్షలు చేయిం చారు. మానవత్వాన్ని చాటిన సీఐ సురేష్ బాబును ఈ సందర్భంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, ఇంద్రాల హరీష్, మురళి, సత్తయ్య, వేణుగోపాల్, బలిజ సంతోష్‌కు మార్, చిన్న రాజం తదితరులు ఉన్నారు.

## సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి



**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో ఉన్న భవన నిర్మాణ కార్మిక సంగం గుమ్మి పుల్లయ్య భవన్‌లో సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కామ్రేడ్ కడారి రాములు ఆధ్వ ర్యంలో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన కామ్రేడ్ రాములు సుధాకర్ రెడ్డి 1998, 2004 సంవత్సరాల్లో నల్గొండ నుంచి లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయ్యారని, 2012 నుండి 2019 వరకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కమ్యూనిస్టు ఉద్యమానికి అద్భుతంగా సేవ లందించారని గుర్తు చేశారు. విద్యార్థిదశ నుంచే ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలంగా పాల్గొన్న ఆయన, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. అలాగే, సురవరం ప్రతాప రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన యోధుడు సుధాకర్ రెడ్డి అని ప్రశంసించారు. ఆయన తుదిశ్వాస వరకు ఎర్రజెం డాకు శ్వాసగా నిలిచారని, ఇప్పుడు ఆయన్ను కళ్లారా చూడలేనంతవారైనా, ఆయన చూపిన మార్గంలో పయనించడమే నిజమైన నివాళి అని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, ఎర్రజెండాను భుజాన మోస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల నర్సయ్య, కోకాపెల్లి శాంతా, పండుగ పోచమల్లు, పండుగ చంద్రయ్య, ఆకుల అంజనే యులు, దప్పు శ్రీను, లాల శ్రీను, దుర్గయ్య, పెంట రాజేశం తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ఓటు చోరీపై ప్రధాని మోదీ మౌనం వీడాలి



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ఓటు చోరీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వీడి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలా రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం నిర్మలా రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఓటు హక్కును కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ,ఎన్ని కల సంఘం హరిస్తున్నాయని విమర్శించారు.ఓటు చోరీపై ప్రధాని మోదీ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నిం చారు.ఎస్ఐఆర్ పేరుతో ఓట్ చోరీ చేయడమే బీజేపీ లక్ష్యమని నిర్మలా రెడ్డి దుయ్యబట్టారు. ఓటు చోరీ అంటే రాజ్యాంగంపై దాడి చేయడమేనని ఆమె పేర్కొన్నారు.బీహార్ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ఇండియా కూటమి కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఓటర్ అధికార్ యాత్ర లో లోక్ సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర ఆరో రోజుకు చేరుకుందని చెబుతూ ఈయాత్రలో కాంగ్రెస్ శ్రేణులతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు, యువకులు, మేధావులు, మహిళలు, పాల్గొం టుండడంతోమంచి స్పందన లభిస్తోందని అన్నారు.ఈ యాత్రలో బీజేపీ చేసినఓటు చోరీపై ప్రజలు ప్రశ్నిస్తు న్నారని నిర్మలా రెడ్డి తెలిపారు.

## బానిస వ్యవస్థ నుండి కార్మికులకు విముక్తి




**ప్రజాపక్షం/కాసిపేట:** దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ అదాని కంపెనీలో ఈనెల 29న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓరియంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్ష అభ్యర్థిగా కొక్కిరాల సత్య పాల్ రావు కంపెనీ గూడు ముందు కార్మికులను ఉద్దే శించి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్న యూనియన్లు కార్మికుల కోసం పనిచేయకుండా, తన స్వలాభం కోసం లాభపడ్డారని ఆరోపించారు. అలాంటి బానిస వ్యవస్థ నుండి కార్మికులను విముక్తి కల్పించడానికే వచ్చామని స్పష్టం చేశారు. ఆరు సంవత్సరాల రాక్షస పాలనను అంతమొందించాల్సిన అవసరం ఉంద న్నారు. తాను గెలిస్తే ప్రతీ కార్మికుడికి సమన్యాయం చేస్తా నన్నారు. ఆరోగ్య సమస్యలు, బోనస్, ఇంక్రిమెంట్లు, పిల్లల విద్య వంటి అంశాలపై ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై లోకల్ అభ్యర్థి కాదనే ప్రచారం చేస్తూ సూట్‌కేస్ రాజకీయాలు నడిపిస్తున్నారని విమ ర్శించారు. కొత్తగా వ్చ్చిన అదాని కంపెనీపై పోరాడా లంటే ట్రేడ్ యూనియన్ పట్ల అవగాహన అవసరమని సత్యపాల్ స్పష్టం చేశబూరు. ఓరియంట్‌లో ఇప్పటికి అమలులో ఉన్న అగ్రిమెంట్లు నా తండ్రి రఘుపతిరావు చేసినవే ఉన్నాయన్నారు. తనకు ప్రతీ కార్మికుడూ సమానమేనని అందరికి న్యాయం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు శంకర్, యూనియన్ నాయకుడు కాల్వ సతీష్ రెడ్డి, కనక రాజు, బొల్లు రమణారెడ్డి, కొమ్ముల బాపు, గొంది వెంకటరమణ, సత్యం, రాజన్న, శేఖర్‌రావు, మురళి రావు, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ప్రాజెక్టులో పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** పిట్లం మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన గైని పండరి(28) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు శనివారం నిజాంసాగర్ ప్రాజెక్టులో పడి మృతిచెందినట్లు నిజాంసా గర్ సబ్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఆదివారం సాయంత్రం ఒక ప్రక టన ద్వారా తెలిపారు. ఆయన తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పండరి జర్నలిస్టుగా పనిచేస్తున్నాడని, శనివారం ఉదయం నిజాంసాగర్ ప్రాజెక్టుతో పాటు బాసర దేవాలయాన్ని దర్శించుకుంటానని ఇంట్లో చెప్పి బయలుదేరగా సాయంత్రం 6 గం.లకు ప్రమాదవశాత్తు కాలు జారి ప్రాజెక్టులో పడిపోగా కుటుం బీకులు, రెస్క్యూ బృందం పండరికోసం గాలించగా ఆదివారం ఉదయం 10 గం.ల ప్రాంతంలో మృతదేహం లభ్యమైందన్నారు. తన కుమారుడు బాగా మద్యం సేవించేవాడని మృతుని తండ్రి హన్మండ్లు నిజాంసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా బడుగ వేడుకలు

**ప్రజాపక్షం/కాసిపేట:** కాసిపేట మండలంలోని తాటిగూడ ఆది వాసి గిరిజన గ్రామంలో పొలాల అమావాస్య వేడుకల్లో భాగంగా ఆదివారం బడుగ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా గ్రామస్థులు ఎద్దులను శుభ్రపరచి, పసుపు రాసి అందంగా అలంకరించారు. అనంతరం హనుమాన్ ఆలయం చుట్టూ ప్రద క్షిణ చూస్తూ, పూజలు చేశారు. పొలాల అమావాస్య రోజున భగ వంతుడే సాక్షాత్తు ఎద్దులను చూడడానికి వస్తాడన్న నమ్మకం స్థాని కంగా ఉంది. ఈ రోజు ప్రతీ ఇంటిలో అమ్మవారికి ప్రత్యేక పిండి వంటలు, గారెలు వంటివి తయారు చేసి మూట కట్టి పక్క పెట్టడం ఆచారం. ఆ తరువాత గ్రామస్థులందరూ ఆ నైవేద్యాన్ని, వెదురుతో తయారు చేసిన కట్టెలను ఊరి బయటనున్న అమ్మవారి ప్రదేశానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జాగేయ్ మాతరి, జగేయ్ అంటూ నినాదాలు చేశారు. సమర్పించిన నైవేద్యాన్ని అంతా కలిసి భుజించి అక్కడున్న వనమూలికలను ఇంటికి తీసుకెళ్లారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పటేల్ మడావి శేఖర్, గ్రామ దేవారి మడావి వెంక టేష్, వెలాది అర్జు, మడావి గోపాల్, మడావి రాజేష్, సిడాం శ్రీని వాస్‌తో పాటు పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**ప్రజాపక్షం/జన్నారం :** బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం కృషిచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం కృషిచేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. ఆదివారం జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిలో పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ గ్రామమైన కవ్వాల్‌లో గౌడ కుస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరి స్తామని హామీనిచ్చారు. కవ్వాల్ గ్రామంలో వాగు నుండి వచ్చే మత్తడి కాలువకు రానున్న వేసవిలో శాశ్వత మరమ్మతులు చేపడ తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవ్వాల్ గౌడ్ సంఘం అధ్య క్షులు కాసారపు పోచాగౌడ్,ఉపాధ్యక్షులు మేరుగు బాల గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు మూల భాస్కర్‌గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ దుర్గం లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, శేషరావు, గౌడ సంఘం నాయకులు తిరుపతిగౌడ్, పోడేటి మల్లేష్ గౌడ్, నారాయణ గౌడ్, అంజగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా తానా పొలా పండుగ

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** జిల్లా కేంద్రంలో చిన్నారులు తానా పొలా పండుగను ఆదివారం ఉత్సాహంగా జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని మొదట కట్టె బొమ్మలతో తయారు చేసిన ఎద్దులకు ప్రత్యేకంగా పూలతో అలంకరించి పూజలు నిర్వ హించి పండి వంటలతో తయారు చేసి నైవేద్యాలను సమర్పిం చారు. అనంతరం సాయంత్రం బ్రహ్మణవాడ గణేష్ మందిర్, పండరినాథ్ ఆలయం వద్ద నుండి రావులవాడ, పొట్టి శ్రీరాములు చౌక్ మీదుగా అంకమరాజు ఆలయం వరకు శోభాయాత్రను నిర్వ హించారు. శోభాయాత్రలో చిన్నారులు హరహర మహదేవ్ అంటూ నినాదాలు చేసుకొంటు ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొన్నారు. గాంధీచౌక్ అంకమరాజు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధర్మోర గ్రామంలో గోమాత అంతక్రియలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని ధర్మోర గ్రామంలో శనివారం రోజున రాత్రి సమయంలో హనుమాన్ మందిర్ యొక్క గోమాత అనారోగ్యంతో మరణించడం జరిగింది.గ్రామస్తులు,వీడీసీ ఆధ్వర్యంలో గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అంతక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు నారాయణరెడ్డి అనిల్ పటేల్ బండారు భూమన్న ప్రశాంత్ చిన్న భూమన్న సయేందర్,మహిళలు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు మానుకోవాలి..

**ప్రజాపక్షం/ముధోల్:** మండలంలోని కొందరు నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి అన్నారు. మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో రోడ్డు నిర్మించకుండానే నిధులు స్వాహా చేశారని తప్పుడు ఆరోపణలు చేసిన నాయకుల వ్యాఖ్యలను ఖండిస్తూ కౌంటర్ గా ఆదివారం మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కొంతమంది నాయకులు తాము చేస్తున్న అభివృద్ధి ఓర్చుకోలేక ఇలాంటి తప్పుడు ప్రచారానికి తెరలేపారు. బూటకపు నాయకులు చెప్పిన తప్పుడు మాటలను కొంతమంది వ్యక్తులు నిజనిర్ధారణ చేయకుండా ప్రచురించడంతో ఏ తప్పు చేయని పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన ఏఈ సస్పెండ్ కు గురికావడం జరిగింది. రోడ్డు నిర్మించుకుండానే 7లక్షల రూపాయల నిధులు స్వాహా చేశారన్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవు.ఇప్పటికైనా మారి సరైన మార్గంలో నడవాలని లేని యెడల చేసిన మాయలకు చెల్లుబాటు తప్పదన్నారు.

**నిజ నిర్ధారణలు పరిశీలించి తప్పు చేయని ఏఈ ని సర్వీస్ లో తీసుకోవాలి ..**

జిల్లా కలెక్టర్ కు విన్నవించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్..

నిధుల దుర్వినియోగం పై వచ్చిన అభియోగాలను పునఃపరిశీలించి ఏ తప్పు చేయని ఏఈ ని వెంటనే విధుల్లో తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు.నిధులు స్వాహా అయినట్లు వచ్చిన తప్పుడు ఆరోపణల్లో ఎలాంటి వాస్తవంలేదని సరైన పత్రాలతో విలేకరుల సమావేశంలో ఉద్ఘాటించారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చి కొత్తగా ఉదోంమగంలో చేరిన ఉద్యోగిపై చేయని తప్పుకి శిక్ష విధించడం సరి కాదని ఉన్నతాధికారులు గమనించాలని పేర్కొన్నారు. ఎన్నో లక్షల రూపాయల చేసిన పనులకు ఆన్లైన్ లో ఇప్పటి వరకు నమోదు చేసుకోలేదు చేయని పనికి ఎలా ఆన్లైన్ చేసుకుంటామన్నారు. అభివృద్ధి పట్ల ఎంతో చిత్త శుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ దిశా నిర్దేశంతోనే ముందుకెళ్తున్నామే తప్ప ఎలాంటి బూటకపు వ్యవహారాలకు పాల్పడటంలేదని వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఎలాంటి అవినీతి జరగలేదని సంబంధిత శాఖ అధికారులు నిజ నిర్ధారణలు నిరూపించి సాటి ఉద్యోగుడిని కాపాడుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో ఆదివాసులకే సీట్లు కేటాయించాలి..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని పెన్షనర్ భవనంలో ఆదివారం రోజున తుడుం దెబ్బ జిల్లా అత్యవసర సమావేశం వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సదర్భంగా రాష్ట ఉపాధ్యక్షుడు వెంగగారి భూమయ్య మాట్లాడుతూ,స్థానిక ఎన్నికలలో ఆదివాసులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.ఎస్టీ రిజర్వేషన్ ఉన్న స్థానాలలో ఆదివాసులకే సీట్లు కేటాయించి,వారిని గెలిపించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆదివాసీ తెగలకు సీట్లు కేటాయించిన పార్టీలకే పూర్తిస్థాయిలో తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.అర్హులైన ఆదివాసులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం లేదని,ఇంద్రమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు సంబంధించి అటవీ అధికారుల దాడులను ఆపాలని భూమయ్య డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం పట్టాలు ఇచ్చినప్పటికీ,ఫారెస్ట్ అధికారులు కావాలని అడ్డుకుని చెట్లు నాటుతున్నారని ఆరోపించారు.ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ మంద మల్లేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు తోడసం గోవర్ధన్,జిల్లా కమిటీ సభ్యులు పోతురాజు శ్రీనివాస్,బోర్రభీమేష్,శ్రీనివాస్,భూమేస్ తదితరులు పాల్గొని చర్చించారు.ఈ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

## మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్న మహిళలు..



**ప్రజాపక్షం/నేరడిగొండ :** మండల కేంద్రంలో నాలుగు వరుసల జాతీయ రహదారి ఏర్పడ్డ నుండి వ్యాపార రీత్యా ప్రభుత్వ కార్యకలాపాల కోసం నిత్యం వందల మంది ప్రజలు వస్తూ పోతుంటారు.మండల కేంద్రంలో ప్రజా అవసరాలైన ప్రజల మరుగుదొడ్లు (ఏకాంత స్థలాలు) లేక మహిళల ఆత్మగౌరవానికి ప్రతికగ నిలిచే మరుగుదోడ్లు మండల కేంద్రంలో ఎక్కడ కనిపించవు.కనీసం ప్రభుత్వ కార్యాలయాలలో కూడా మరుగుదొడ్ల మాట దేవుడేరుగు అన్న చందంగా ఉంది.ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రంలో ఉండడం వల్ల వివిధ పనుల రిత్యా మండల కేంద్రానికి ప్రజలు వస్తూ ఉంటారు.ఇక్కడి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు నిత్యం ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు.అందులో పురుషులు ఎక్కడ జాగా కనబడితే అక్కడ మల,మూత్ర,విసర్జన జరిపిస్తున్నారు.కానీ మహిళా మణులకు అత్యవసరం ఏర్పడితే అవస్థలు తప్పడం లేదని మహిళామణులు వాపోతున్నారు.స్థానిక ఎమ్మెల్యే నివాసం మండల కేంద్రంలో ఉండడం,బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్,మండల కేంద్రంలోనే నివాసం ఉండడం,నియోజకవర్గ ప్రజలు ప్రతినిత్యం ఏదో ఒక పని రిత్యా ప్రతిరోజు సమస్యలు చెప్పుకోవడానికి వీరి వద్దకు వస్తుంటారు అటు ప్రజా ప్రతినిధులైన,నాయకులు,పౌర సమాజం,స్వచ్ఛంద సంస్థలు,ముందుకు వచ్చి మరుగుదోడ్లను ఏర్పాటు చేయాలని లేద పాలనధికారి చొరవ తీసుకొని ప్రత్యేక గ్రాంట్‌ను విడుదల చేసి నిర్మించాలని స్వచ్ఛభారత్ లక్ష్యం నెరవేరుస్తారని వేడుకుంటున్నారు.ఏది ఏమైనా ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి,ప్రభుత్వ కార్యాలయాలలో,పబ్లిక్ అవసరాలకు బస్ స్టాప్ ల వద్ద కనీసం మొబైల్ మరుగుదొడ్లనైనా ఏర్పాటు చేయాలని అంటున్నారు.

## రెండు రోజులకే అంతమైన పనికందు ప్రాణం..



**ప్రజాపక్షం/బైంసా:** బైంసాలో పట్టణంలో శనివారం విషాదకరమైన దుర్ఘటన చోటు చేసుకుంది జన్మించిన రెండు రోజులు కూడా గడవక ముందే ఒక పసికందు ప్రాణం కోల్పోయింది.పుట్టిన గంటకే తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ప్రాణాపాయ స్థితికి చెరుకున్న పసికందును రక్షించేందుకు వైద్యులు మెరుగైన రీతిలో చికిత్సలు అందించినా ఫలితం కానరాలేదు..శిశువు గుండె చప్పుడు అగిపోయి తిరిగిరాని లోకాలకు తరలిపోయింది.తల్లితంద్రులు,కుటుంబీకులకు తీరని శోకాన్ని మిగిల్చి వెళ్ళిపోయింది.విషాద ఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.బాసర మండలంలోని సాలాపూర్ గ్రామానికి చెందిన పూజ అనే గర్భిణీ పురుటి నొప్పులతో బాదపడుతుండటంతో కుటుంబీకులు రెండవ ప్రసవ నిమిత్తం గురువారం ఉదయం 10 గంటల సమయంలో బైంసాలోని ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు.వైద్యాధికారిణులు గర్భిణీకి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్స నిర్వహించగా ఆడబిడ్డను ప్రసవించింది.తొలి కాన్పులో ఆడ శిశువు జన్మించగా మలికాన్పులో సైతం ఆడశిశువుకు జన్మనిచ్చింది.అయితే శిశువు పుట్టిన గంట వ్యవధిలోనే ఆనారోగ్యం సమస బారిన పడి అస్వస్థత చెందింది.శిశువు ఆరోగ్య సమస్య గుర్తించిన ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులు,సిబ్బంది స్థానికంగా అన్ని రకాల చికిత్సలు నిర్వహించారు.శిశువు ఆరోగ్య రక్షణకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరమున్న దృష్ట్యా పెద్ద ఆసుపత్రికి తీసుకవెళ్లాలని సూచించారు. దీంతో కుటుంబీకులు శిశువును ఇక్కడి ఒక ప్రైవేట్ ఆసుపత్రికి శిశువును తరలించారు.ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు బాధిత కుటుంబానికి సూచించారు. దీంలో కుటుంబీకులు శిశువును శుక్రవారం ఉదయం వేళలో బైంసా నుంచి నిజామాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహింపచేశారు. ఇక్కడ చికిత్సలు అందిస్తున్న సమయంలో శిశువు మృతి చెందినట్లుగా కన్నిటి పర్యంతమవుతూ వెల్లడించారు. బైంసా ఏరియా ఆసుపత్రితో పాటు ఇక్కడి నిజామాబాద్ ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు శిశువు ఆరోగ్యం కోసం చేసిన ప్రయత్నాలన్నీ విఫలమవ్వడంతో శిశువు ప్రాణాలు కాపాడలేకపోయారు. దీంతో తనువు చాలించిన శిశువుకు రెండు రోజులకే నూరేళ్లు నిండిపోయాయి.

## కాల్వ తండాలో తిజు ఉత్సవాలు,యువతుల నృత్యాలు..



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:** దిల్వార్పూర్ మండలంలోని కాల్వ తండాలో తీజ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా యువతులు పవిత్రంగా ఈ పండుగను నిర్వహించారు.తొమ్మిది రోజుల పాటు శ్రీ జగదాంబ దేవి ఆలయంలో గోధుమలను చల్లి,ఉదయం సాయంత్రం నీరు పోస్తూ సంప్రదాయాలను పాటించారు.ఈ ఉత్సవాలలో వివాహం కాని మహిళలు పాల్గొని మంచి జీవిత భాగస్వామి కోసం దేవతను ప్రార్థిస్తారు.పండుగ ముగింపు సందర్భంగా,కాల్వ తండాలోని జగదంబ ఆలయం నుంచి డీజే,కోలాటాలతో కూడిన ఊరేగింపు నిర్వహించారు.యువతులు ఆటపాటలతో,నృత్యాలతో సందడి చేశారు.ఈ ఊరేగింపు చిట్యాల వాగు వరకు సాగింది.అక్కడ వారు మొలకెత్తిన గోధుమలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దిల్వార్పూర్ ఎస్సై రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం..



**ప్రజాపక్షం/ముధోల్:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు.ఆదివారం ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఆయన జయంతి పురస్కరించుకుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ పోరాట పటిమనిన,స్ఫూర్తిగా తీసుకొని ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ఆయా పార్టీల నాయకులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన ముద్గల్ గ్రామస్తులు..

**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ మండలంలోని ముద్దల్ గ్రామ మాజీ సర్పంచ్ రామ్ చందర్ భాలేరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆదివారం ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిసి సోమవారం ముద్దల్ గ్రామంలో నిర్వహించే అన్నా భావు సాటె 105 వ జయంతికి రావాలని ఆహ్వానించారు. దీనికిగాను ఆయన స్పందించి తప్పకుండా వస్తానని హామీనిచ్చారు.జయంతి వేడుకలకు తనను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.జయంతి వేడుకలను సైతం పండుగలా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ జడ్పీటీసీ నర్సాగౌడ్,ముధోల్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఏడిసిసి బ్యాంక్ డీజీఎం భాస్కర్ రెడ్డి..

**ప్రజాపక్షం/సారంగాపూర్:** సారంగాపూర్ మండలంలోని సుప్రసిద్ధ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారిని అదిలాబాద్ ఏడిసిసి బ్యాంక్ డిజిఎం భాస్కర్ రెడ్డి కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ కవితలు ఆదివారం దర్శగించుకున్నారు.ఈ సదర్భంగా పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు జరిపారు.ఆలయ పండితులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వాదాలు అందజేశారు.ఇందులో ఆలయ కమిటీ చైర్మన్ భోజ గౌడ్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ స్టాప్ శివ అభిలాష్ గౌడ్ గోల్డ్ అప్రైజర్స్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చిన ఆటో డ్రైవర్లు..

**ప్రజాపక్షం/సోన్:** వర్షంతో గుంతల మయమైనటువంటి రోడ్డలను బాగు చేస్తే ప్రయాణం సాఫీగా సాగుతుందని తలచి గుంతలను ఆదివారం మట్టితో నింపారు.నిర్మల్ నుండి 15 కిలోమీటర్ల దూరంలో సోన్ మండలంలోని కూచన్‌పల్లి గ్రామం వరకు అక్కడక్కడ రోడ్డు గుంతలు ఏర్పడి ప్రయాణం చేయుట చాలా ఇబ్బందికరంగా ఉందని భావించిన ఐదుగురు ఆటో డ్రైవర్లు కూచన్‌పల్లి నుంచి శాంతినగర్ ఎక్స్ రోడ్ వరకు రోడ్డుపై ఏర్పడిన గుంతలను మట్టితో నింపారు.అలిశెట్టి గంగాధర్, జనతా నర్సయ్య,గంగుల అభిలేష్, బొమ్మి మోహన్, షేక్ బాషు లను పలువురు అభినందించారు.

## శివాలయనికి 25 లక్షల నిధుల మంజూరు ప్రొసీడింగ్‌ను అందజేసిన ఎమెల్యే..

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా మండలంలోని కుంసరా గ్రామం లో శివాలయ నిర్మాణానికి ప్రభుత్వం 50 లక్షల నిధులు కేటాయించగా,మొదటి దశలో నిధులు కేటాయించగా,మొదటి దశలో 25 లక్షల రూపాయల నిధుల మంజూరు ప్రొసిడింగ్ కాపి ని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గ్రామస్తులకు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు సొలంకి భీంరావ్,పండిత్ రావ్ తదితరులు ఉన్నారు.

# ఉద్యోగుల హక్కుల సాధనకు 'జంగ్ సైరన్'

రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్

ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభకు ప్రతి ఉద్యోగి తరలిరండి

సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహదినంగా భావించాలి



**ప్రజాపక్షం /ఆర్మూర్ :** ఆదివారం ఆర్మూర్ యూనిట్ కార్యాలయంలో ఎస్ఆర్ఎస్పి, భీంగల్ యూనిట్ కార్యవర్గ సమావేశాన్ని ఇరు యూనిట్ల అధ్యక్షుడు ప్రవీణ్ రాజ్, సృజన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంప్లాయిస్ జెఎసి జిల్లా చైర్మన్, టిఎన్జివో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టిఎన్జివో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ హాజరయ్యారు. ముఖ్య అతిథుల సమక్షంలో ఇరు యూనిట్ల కార్యవర్గ సభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు ఎజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనకై రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపినప్పటికి సమస్యల పరిష్కారానికి ఏర్పడినటువంటి జాప్యం, అనిచ్చితిని తొలగించుటకు 206 సంఘాల భాగస్వామ్య సంఘాలతో ఏర్పడిన ఉద్యోగ జేఏసి సమక్షంలో ఈనెల 19న, టిఎన్జివో కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంప్లాయిస్ జేఏసి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అఖిలభారత ఉద్యోగుల సమైక్య జాతీయ అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసి రాష్ట్ర చైర్మన్, మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ టిఎన్జివో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి డాక్టర్ హుస్సేని (ముజీబ్), ఇతర రాష్ట్ర జేఏసి నాయకుల సమక్షంలో రాష్ట్ర జేఏసి సమావేశంలో సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం ఉద్యోగుల హక్కుల సాధనకొరకై జంగ్ సైరన్ మోగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ఉద్యమ కార్యాచరణను తెలుపుతు సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహదినంగా భావించి, ఆరోజున ఆయా జిల్లాల ఎంప్లాయిస్ జేఏసి ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో ఐడివోసి కార్యాలయాల ముందు, నల్ల బ్యాడ్జిలు ధరించి, నిరసన కార్యక్రమాలు నిర్వహించుకొని, అంతం కొరకు ఏర్పాటు చేసిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి తరలి రావాలన్నారు.

టిఎన్జివో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, ఎస్ఆర్ఎస్పి యూనిట్ కార్యదర్శి సాయికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, టిఎన్జివో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, ఇరు యూనిట్ల కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కారెక్కుతున్న విజయభారతి

### ఆర్మూర్ ఆడబిడ్డను ఆశీర్వదించాలని విజ్ఞప్తి



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** ఆర్మూర్ నియోజకవర్గం నుంచి ఆలూరు మండల కేంద్రానికి చెందిన జన నాయకుడు కీర్తిశేషులు ఆలూరు గంగారెడ్డి కుమార్తె విజయభారతి పువ్వును వీడి కారెక్కుతున్నట్టు తెలిసిందే. అందుకే కెసిఆర్ ఆశీర్వాదంతో కెటిఆర్ సమక్షంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సమక్షంలో సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవనంలో పెద్ద ఎత్తున ఆర్మూర్ నియోజకవర్గం నుంచి సుమారు 250 కార్లతో భారీ ర్యాలీతో తరలివెళ్ళి బిఆర్ఎస్‌లో చేరుతున్నారు. అందుకు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలు టిఆర్ఎస్‌పైన ఉండాలని ఆమె నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె పార్టీ నాయకులకు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## టిఎస్ఎ రాష్ట్ర కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల రాష్ట్ర కార్యకర్తల, నాయకుల సమావేశం నగరంలో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించామని రాష్ట్ర అధ్యక్షునిగా కిరణ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర కమిటీని 21 మందితో ఎన్నుక్నుట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షునిగా కిరణ్‌కుమార్ (నిజామాబాద్) తదితర జిల్లాలకు చెందిన వారిని కార్యవర్గంలో ఎన్నుకున్నామన్నారు.

## పిడిఎస్‌యు విద్యార్థి పోరుబాట యాత్ర

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రజాపంథా భీమ్‌గల్ మండల కార్యదర్శి రాజేశ్వర్, నరేందర్ అన్నారు. ఆదివారం పీడీఎస్‌యు విద్యార్థి సం౦ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యార్థి పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా పీడీఎస్‌యు విద్యార్థి నాయకులు భీమ్‌గల్‌లో పలు స్కూల్‌ను సందర్శించి రాజేశ్వర్, నరేందర్ హాజరై మాట్లాడారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చి ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, నిఖిల్, రుచిత, వివేక్, వినయ్, వెంకట్‌బాలు విద్యార్థులు పాల్గొన్నారు.

## కూచిపూడి కళాకారిణి అనఘాకు ఘనసన్మానం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కూచిపూడి కళాకారిణి చిన్నారి అనఘాశర్మకు బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఇందూరుశాఖ ఆధ్వర్యంలో ఘనసన్మానం చేశారు. కార్యక్రమంలో సంక్షేమశాఖ వ్యవస్థాపక కార్యదర్శి బాలశ్రీనివాస్, విశిష్ట అతిథి కిషన్, జిల్లా సభ అధ్యక్షులు యుగంధర్ రాజకుమార్ సుబేదార్, చంద్రశేఖర్, రణదీష్ పాల్గొని అనఘాను ఆశీర్వదించారు.

## మరో మూడు నెలలు బియ్యమట?

**ప్రజాపక్షం / నందిపేట్ :** రాష్ట్ర వ్యాప్తంగా మరో మూడునెలల పాటు రేషన్ షాప్‌ల ద్వారా బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల బియ్యంతోపాటు అన్ని నిత్యవసర సరుకులు లబ్ధిదారులకు అందజేయనున్నారు. ఈ విషయం పై అధికారులకు ఇంకా ఆదేశాలు రావలసి ఉంది.

## హైకోర్టు తీర్పును వెంటనే అమలుచేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్ అన్నారు. ఆదివారం కేర్ డిగ్రీ కళాశాలలో డిఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సిపిఎస్ అమలు తేది 2004 సెప్టెంబర్ 1కి ముందు నియామక నోటిఫికేషన్లు వ్రాతపరీక్ష, ఫలితాలు విడుదలై సిపిఎస్ అమలు 2004 సెప్టెంబర్ తర్వాత ప్రభుత్వ ఆలస్యం కారణంగా నియామకం జరిగి సిపిఎస్ విధానంలో కొనసాగుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని మెమో 57 ఇచ్చామన్నారు. 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, డీఎస్సీ 2003 పాత పెన్షన్ పోఆరట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమావేశంలో 70 మంది డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 2003 డీఎస్సీ పాత పెన్షన్ పోరాట సమితి నాయకులు విజయ్‌కుమార్, వెంకటరాజరెడ్డి, సురేందర్, రామకృష్ణ, మురళి, మాణిక్యం, పరమేశ్వర్, స్వప్న, మాధవి, రాగసుధ, సుజాత పాల్గొన్నారు.

## కుద్వాన్‌పూర్ ఉపాధ్యాయుడు శంకర్ సస్పెన్షన్

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండలంలోని ఖుద్వాన్‌పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న శంకర్‌ను జిల్లా విద్యాధికారి విదుల నుంచి తప్పిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. శంకర్ ఉపాధ్యాయుడు మండలంలోని ఖుద్వాన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారు. ఆయన రెండవ, మూడవ తరగతి విద్యార్థుల కళ్లలో కారంచల్లి కొట్టాడు. ఈ విషయం విద్యార్థులు తల్లిదండ్రులకు ఫిర్యాదుచేయగా పారిపోయాడు. ఈ విషయం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వెంటనే మండల విద్యాధికారి గంగాధర్ ప్రాథమిక విచారణ జరిపి నివేదిక జిల్లా విద్యాధికారికి సమర్పించగా ఆయన ఆదివారం సదరు ఉపాధ్యాయుడిని విదుల నుంచి తప్పిస్తు ఉత్తర్వులు జారీచేశారు.

## ఉమ్మడి జిల్లాకు రెండు సిఒఇ మైనార్టీ కళాశాలలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మైనార్టీ గురుకులాల విద్యాసంస్థలు (టెమ్రిస్) ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఒఇ) కళాశాలలు రెండు మంజూరయ్యాయి. ఈ మేరకు టెమ్రిస్ సెక్రటరీ షఫియుల్లా ఉత్తర్వులు జారీ చేశారు. సిఒఇ కలాశాలల్లోనాగారంలో బాలుర కోసం ధర్మపురి హిల్స్‌లోని మదీనా ఈద్గాలోని గర్ల్స్ 3 లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టెమ్రిస్ ఉమ్మడి జిల్లా ఆర్ఎల్‌సి బషీర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా మైనార్టీ కేగిరికి చెందిన (ముస్లింలు, క్రిస్టియన్లు, పార్సీలు, జైనులు, సిక్కులు) వారితో పాటు నాన్ మైనార్టీ కోటా కింద (ఎస్సీ, ఎస్టీ, బిసి, ఒసి) అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపిసి, బైపిసి గ్రూపుల్లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు అర్హులన్నారు. దరఖాస్తులు సమర్పించడానికి ఈనెల 29 వరకు గడువు ఉందన్నారు. మరిన్ని వివరాలకు మైనార్టీ గురుకులాల ప్రిన్సిపాల్ సయ్యద్ హైదర్ 8985783112, ఆయేషా 8555030851 ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయాధికారి బసీర్ కార్యాలయంలో 9849419469 లలో సంప్రదించాలన్నారు.

## సమాజ స్థాపనకు కృషి : సిపిఐ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** హైదరాబాద్ మక్దూంభవన్‌లో అమరులు సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివదేహం వద్ద నిజామాబాద్ సిపిఐ బృందం నివాళులర్పించారు. సురవరం ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థి తర్వాత యువజన కార్మిక, సిపిఐ అనేక బాధ్యతలో పని చేశారని ఆయన కోరుకున్న సమసమాజం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. ఈ బృందంలో పి. సుధాకర్, కె.భూమయ్య, వై.ఓమయ్య, రాజేశ్వర్, స్వరూపరాణి, గంగారాం, రాధాకుమార్ పాల్గొన్నారు.

## నిండు కుండల్లా చెరువులు

### రైతుల్లో సంతోషం

**ప్రజాపక్షం/నందిపేట్ :** ప్రస్తుత ఖరీఫ్‌లో వర్షాలు పడి పంటలు పండుతాయని రైతులు ఆశతో ఉన్నారు. వరిపంట నాటి కొన్ని రోజులు వర్షాలు లేక పంటలు ఎండిపోయాయి. రైతులు ఎంతో బాధపడ్డారు. దేవుడు కరుణించి వర్షాలు పడడంతో ఒకవైపు శ్రీరాం సాగర్ నిండడం రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎండిన పంటలు వర్షాలతో మళ్లీ చిగురించడంతో ఈసారి పంటలు చేతికి వస్తాయని నమ్మకం కుదిరింది. కలుపుతీయడం, రెండోకోట మందు చల్లుకోవడంలో రైతులు నిమగ్నమయ్యారు. నందిపేట్ మండలంలో ప్రస్తుత ఖరీఫ్‌లో సుమారు 19 వేల 500 ఎకరాలలో నాటారు. 1440 ఎకరాలలో మొక్కజొన్న, 630 ఎకరాలలో పసుపు, సోయాబిన్ పంట వేశారు. కూరగాయలు, ఆయిల్ ఫాం వంటి పంటలను రైతులు వేశారు. ఈసారి ఎలాగైనా గడ్డకు ఎక్కి దక్కించుకుంటాం అని రైతులు ఆశతో ఉన్నారు. ఈసారి పంటలు దక్కించుకొని లాబాలు పొందాలని ఎదురుచూస్తున్నారు. అధికారుల సహకారం, ఎరువుల కొరత లేకపోవడం వారికి కలిసివచ్చింది.

## విద్యను నేర్పే గురువులు విద్యార్థులపై చిన్నచూపు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ :** విద్యను నేర్పే గురువులు విద్యార్థులపై చిన్నచూపు సరికాదని, అలాంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రహమాన్ అన్నారు. ఆదివారం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రహమాన్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం జిల్లాలోని నందిపేట్ ఖుద్వాన్‌పూర్ గ్రామ పాఠశాలలో విద్యార్థులకు చదువు నేర్పే గురువులు విద్య నేర్పాల్సిన ఉపాధ్యాయుడు మానవత్వం మరిచిపోయి కొందరు విద్యార్థులకు కండ్లు, ముక్కులో చెవులో కారం చల్లడంతో ఇంటికి వెళ్లిన విద్యార్థులకు తల్లిదండ్రులు పాఠశాలలో ఏం జరిగిందని అడగగా ఉపాధ్యాయుడు మమ్మల్ని ఇష్టానుసారంగా కొట్టడం జరిగిందని తల్లిదండ్రులకు చెప్పారని, వెంటనే స్పందించిన తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని పిల్లలపై జరిగిన ఘటనపై ఉపాధ్యాయుడిని విచారించగా ఘటన జరిగింది వాస్తవమేనన్నారు. ఎన్ఎస్‌యుఐ పక్షాన ఇక నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు తీరు మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటన మరోకసారి వెలుగులోకి వస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ విద్యార్థి నాయకులు నిశాంత్, ప్రణీత్, సృజన్, ప్రవీన్, ధనూష్, శశాంత్, రామ్‌చరణ్ నాయకులు పాల్గొన్నారు.

## శనివారం అమావాస్య సందర్భంగా రెండున్నర లక్షల ఆదాయం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలం జాన్కంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద గల ప్రసిద్ధ అష్టముఖి కొనేరులో శనివారం అమావాస్య సందర్భంగా వేలాదిగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ మేరకు సుమారు 20వేల నుంచి 30వేల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. ఆలయానికి రెండు లక్షల 50వేల 456రూపాయాల ఆదాయం చేకూరిందని దేవాదాయ శాఖ ఇన్స్‌స్పెక్టర్ కమల, ఈవో వేణు వెల్లడించారు.